విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం శ్రీ సత్యసాయి 5
గురువారం 05 జూన్ 2025

# నమ్మించి.. నట్టేట ముంచి...!



- ప్రజలను దారుణంగా మోసం చేసిన చంద్రబాబు
- సూపర్ సిక్స్ హామీల అమలులో తీవ్ర వైఫల్యం
- చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా వెన్నుపోటు ఖాయం
- సంక్షేమ పథకాలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్
- వైసీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు
- వ్యవస్థలను అడ్డుపెట్టుకుని ఏడాదిగా అరాచక పాలన
- అధికార పార్టీకి జీహుజూర్ అంటున్న పోలీసులు
- అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా వైసీపీ ప్రజాపక్షమే..!
- హామీలు అమలు జరిగేలా ప్రభుత్వ మెడలు వంచుతాం
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ
- అనంతలో హోరెత్తిన 'వెన్నుపోటు దినం' నిరసన
- కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ర్యాలీ
- బాబు ష్యూరిటీ ఇస్తే మోసం గ్యారంటీ అంటూ నినాదాలు




అనంతపురం, జూన్ 4 (అంతప్రభ)

ఎన్నికలకు ముందు అలవికాని హామీలతో ప్రజలను నమ్మించిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక వారిని నట్టేట ముంచారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చి ఏడాది అవుతున్నా ఒక్క పథకాన్నీ అమలు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏడాది పాలనా వైఫల్యాలను ఎండగడుతూ బుధవారం అనంతపురంలో 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీ నిర్వహించారు. ముందుగా పాతూరులోని తాడిపత్రి బస్టాండ్‌లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి అనంతతో పాటు వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆ తర్వాత చెన్నకేశవస్వామి దేవాలయం నుంచి పవర్ ఆఫీస్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా చంద్రబాబు వెన్నుపోటు రాజీయాలను గుర్తు చేస్తూ వైసీపీ శ్రేణులు కదంతొక్కాయి. బాబు ష్యూరిటీ ఇస్తే మోసం గ్యారంటీ అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. కలెక్టరేట్ వద్దకు చేరుకున్నాక నాయకులు ప్రసంగించి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ "రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైంది. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చారు. ఏడాది గడిచినా ఒక్క హామీ అమలు చేసిన పాపానపోలేదు. ఎన్నికలకు ముందు రైతులకు ఏటా రూ.20 వేలు ఇస్తామన్నారు. తల్లికి వందనం పేరుతో రూ.15 వేలు అందిస్తామన్నారు. మహిళలకు ప్రతి నెలా రూ.1500.. నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3 వేలు నిరుద్యోగ భృతి అన్నారు. కానీ ఏడాదిగా చంద్రబాబు అందరినీ నిలువునా మోసం చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయడం చేతకాక ప్రజలను తప్పుదోవ పట్టించడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. చివరకు హత్యలకు కూడా వెనుకాడడం లేదు. ప్రతిపక్ష నాయకులు, వారి కుటుంబ సభ్యులపై కేసులు పెట్టే దౌర్భాగ్య పరిస్థితులు నెలకొన్నాయి. తమకు ప్రజలు ఏకపక్ష విజయం అందించారని చెప్పుకుంటూ కూటమి పార్టీల నాయకులు ఏడాది గడిపేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేవలం అధికారం కోసం పనిచేసే పార్టీ కాదు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మాకు ప్రజల సంక్షేమమే లక్ష్యం. వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. కానీ నేడు ఆ పరిస్థితులు లేవు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా వెన్నుపోటు పొడవడం ఖాయం. పిల్లనిచ్చిన మామకే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు.. చివరకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు కూడా వెన్నుపోటు పొడుస్తున్నారు. 2014లో కూడా డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని మహిళలను నమ్మించారు. రైతులకు రుణాలు మాఫీ చేస్తానన్నారు. చివరకు అధికారంలోకి రాగానే వారికి వెన్నుపోటు పొడిచారు. 2024లోనూ అదే పరిస్థితి. వైఎస్ జగన్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను అమలు చేస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు.. ఏడాదిగా దుష్టపాలన సాగిస్తున్నారు. వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకుని అరాచక పాలన చేస్తున్నారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు ప్రజాస్వామ్య పద్ధతిలో వారి నియోజకవర్గాల్లో పని చేసుకునే పరిస్థితులు లేవు. టీడీపీ నాయకులకు జీహుజూర్ అనే అధికారులు జిల్లాలో ఉన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితులు ఎన్నడూ లేవు. లా అండ్ ఆర్డర్‌ను సక్రమంగా అమలు చేయడం లేదు. వైసీపీ నాయకులను గృహ నిర్బంధాలు చేయిస్తున్నారు. త్వరలో మిమ్మల్ని కూడా గృహ నిర్బంధం చేసే పరిస్థితులు వస్తాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు జరిగేలా కూటమి ప్రభుత్వం మెడలు వంచుతాం" అని అనంత తెలిపారు. వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది అవుతున్నా సూపర్ సిక్స్ హామీల్లో ఒక్కటీ అమలు చేయలేదన్నారు. సంపద సృష్టి జరిగితే పథకాలు ఇస్తామనడం దారుణమన్నారు. అమరావతితో కొన్ని బిల్డింగులు కట్టడం అభివృద్ధి కాదని, గ్రామగ్రామాన అది కనిపించాలని తెలిపారు. జగన్ హయాంలో విద్యావ్యవస్థ ఓ వెలుగు వెలిగితే నేడు నిర్వీర్యం అవుతోందని మండిపడ్డారు. ప్రజల పక్షాన వైఎస్ఆర్‌సీపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు

## విజయవంతమైన వెన్నుపోటు దినోత్సవ ర్యాలీ

- ఉరవకొండ వెన్నుపోటు దినోత్సవం ర్యాలీ కదం తొక్కిన వైసిపి పార్టీ శ్రేణులు
- తేదేపా సూపర్ సిక్స్ హామీలు జాడ ఎక్కడ
- రెడ్ బుక్ పేరుతో కక్షపూరిత రాజకీయాలు
- ప్రజలను నమ్మించి మోసం చేయడంలో తేదేపా దిట్ట
- 12 నెలకే తెదేపా రికార్డు స్థాయిలో చేసిన అప్పు 1.5 లక్షల కోట్లు
- సంపద సృష్టిస్తున్నారా, లేఖ అప్పుల సృష్టా.. మాజీ ఎమ్మెల్యే
- హంద్రీనీవా లైనింగ్ పనులతో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన తెదేపా







కూడేరు, జూన్ 4 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం లో బుధవారం రోజున రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు కూటమి ప్రభుత్వం అలివిగాని హామీలతో గద్దెనెక్కిన తెదేపా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తున్న తరుణంలో వైసిపి అధిష్టానం అధినేత పిలుపుమేరకు ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త వై. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు, వైసిపి పార్టీ అభిమానులు ప్రజలు స్వచ్ఛందంగా వెన్నుపోటు దినోత్సవ నిరసన ర్యాలీని ఉరగాద్రి కళ్యాణ మండపం నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ప్రజలతో పెద్ద ఎత్తున వెన్నుపోటు దినోత్సవ ర్యాలీతో నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల ముందు తెదేపా ప్రజల సంక్షేమానికి కట్టబడి ఉందని పలు బహిరంగ సభల్లో ఊదరగొట్టిన తెదేపా అధికారాన్ని చేపట్టగానే ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అవసరమైతే ప్రజల సంక్షేమం కోసం సంపద సృష్టించి, సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రజల ఆదుకుంటామని చెప్పిన అధికార పక్షం సూపర్ సిక్స్ పథకాల జాడ ఎక్కడ మాజీ ఎమ్మెల్యే ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం కొలువుతీరీ 12 నెలలు అవుతున్న సంక్షేమాన్ని అమలు చేయకుండా ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చకుండా ప్రజలను నమ్మించి అడుగడుగునా మోసం చేస్తున్న తెదేపాకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన వెన్నుపోటు దినోత్సవ ర్యాలీ తోనైన ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజలును ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే

8లో

## యోగాతో మానసిక ఆరోగ్యం - డిఎం అండ్ హెచ్ ఓ డా.ఈ.బి.దేవి




అనంతపురం, జూన్ 4 (అంతప్రభ)

యోగాసనాలు వేయడం ద్వారా ఒత్తిడిని దూరం చేసుకోవచ్చునితద్వారా మానసిక ఆరోగ్యం చేకూరుతుందని డిఎం అండ్ హెచ్ఓ డా.ఈ.బి.దేవి , తెలిపారు. బుధవారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా విద్యా శాఖ ఆద్వర్యం లో స్థానిక పి టి సి ప్రాంగణం లో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎంహెచ్వో మాట్లాడుతూ, నిత్యం యోగ చేయడం ద్వారా ప్రతి ఒక్కరిలోని ఒత్తిడి దూరమవుతుందన్నారు. మానవుని దైనందిక జీవితం ప్రస్తుతం ఉరుకుల పరుగుల మధ్య సాగుతోందని, ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయడం ద్వారా అనేక శారీరక రుగ్మతల నుండి కూడా బయటపడవచ్చున్నారు.అలాగే ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకుని జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఆరోగ్య, ఆనంద,ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు.

విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు మాట్లాడుతూ, ప్రతిరోజు యోగా చేయడం వలన ఆరోగ్యం బాగుంటుందన్నారు.యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగ చేసి ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు.ఈ కార్యక్రమంలో దాదాపు 750 మంది యోగ అభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి శైలజ ,డి వి ఓ రమణ ,పి టి సి ప్రిన్సిపాల్ వాసుదేవన్ ,ఏ ఆర్ డి ఎస్ పి నీలకంఠ ,డి టి డబ్ల్యూ ఓ రామాంజినేయులు , ఎస్ ఎస్ టి వెల్ఫర్ డి డి కుష్బూ ,డి ఐ పి ఆర్ ఓ పి. గురుస్వామి శెట్టి, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, , ఆయుష్ డిపార్ట్మెంట్ అధికారులు డా. లాల్య నాయక్, డా. భాస్కర్, యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజారావు, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, విద్యా శాఖ అనుబంధ శాఖల సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు జలాశయానికి నీరందించే పనులు వెంటనే పునః ప్రారంభించాలి

- భూసేకరణ, పరిహారంకు సంబంధించిన విషయాలు ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రితో మాట్లాడుతాం
- హంద్రీనీవా అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- పరిటాల శ్రీరామ్ తో కలిసి హంద్రీనీవా కాలువ లైనింగ్ తదితర అంశాలపై చర్చ
- అన్ని చెరువులకు నీరందేలా తూములు ఏర్పాటు చేస్తున్నామన్న అధికారులు



అనంతపురం, జూన్ 4 (అంతప్రభ)

జీడిపల్లి జలాశయం నుంచి పేరూరు అప్పర్ పెన్నార్ (పరిటాల రవీంద్ర సాగునీటి పథకం) జలాశయానికి నీరందించే పనులు పునఃప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని హంద్రీనీవా అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తో కలిసి హంద్రీనీవా అధికారులతో సమావేశమయ్యారు. హంద్రీనీవా ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, ఈఈ శ్రీనివాసులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గతంలో పేరూరు జలాశయంకు నీరందించే పనులు కొంత వరకు జరిగాయని.. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో అవి ఎక్కడికక్కడ ఆగిపోయాయన్నారు. అప్పట్లో భూసేకరణ జరిగిందని.. ఇంకా రిజర్వాయర్ల నిర్మాణానికి భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, జలవనరులశాఖ మంత్రి దృష్టికి అన్ని అంశాలు తీసుకెళ్లామని.. దీనిపై ప్రస్తుత పరిస్థితి గురించి మీరు నివేదికలు పంపాలని అధికారులకు సూచించారు. భూసేకరణ, భూములకు ఎంత వరకు పరిహారం ఇవ్వాలన్న దానిపై నివేదిక ఇవ్వాలన్నారు. త్వరలోనే ఆర్థిక మంత్రిని కలిసి పరిహారం వచ్చేలా చూస్తామన్నారు. మరోవైపు హంద్రీనీవా కాలువకు లైనింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో చెరువులకు నీరందించే విధంగా తూములు, కాలువపై రైతులకు అనుకూలంగా బ్రిడ్జిలు ఏర్పాటుపై ఆరా తీశారు. నిర్దేశిత చెరువులన్నింటికీ నీరందించేలా తూములు ఏర్పాటు చేసినట్టు, బ్రిడ్జిలు కూడా నిర్మిస్తామని అధికారులు వివరించారు. మరో రెండు చెరువులకు కూడా ప్రతిపాదనలు పంపామని చెప్పగా.. వాటికి కూడా త్వరలోనే తూములు ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు వివరించారు. త్వరితగతిన పేరూరు జలాశయంకు సంబంధించిన నివేదికలు పంపి జలాశయంకు నీరందేలా చూడాలని ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ అధికారులకు సూచించారు..

## ఢిల్లీలో జరిగే పర్యావరణ సదస్సుకు అనంత మేయర్ కు అవకాశం



అనంతపురం, జూన్ 4 (అంతప్రభ)

అనంతపురం మునిసిపల్ మెయిర్ వాసిమ్ కు భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2025 జూన్ 5 (గురు వారం) ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025ని పురస్కరించుకుని న్యూఢిల్లీలో ఒక రోజు కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ సదస్సులో పాల్గొనడానికి అనంతపురం మేయర్ వసీమ్ కు అవకాశం దక్కింది. గురువారం ఢిల్లీ లో జరిగే సదస్సులో మేయర్ వసీమ్ పాల్గొంటున్నారు. ప్రధానంగా ఈ సంవత్సరం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే థీమ్ మీద సదస్సు జరుగుతోంది. నగరాల్లో, పట్టణాల్లో నిర్వహణ లేని చెత్తాచెదారం వల్ల ఎదురయ్యే పర్యావరణ మరియు ప్రజారోగ్య సవాళ్లను పరిష్కరించాల్సిన తక్షణ చర్యలపై సదస్సులో పాల్గొని వివరించానున్నారు. సమాజంలోని అన్ని రంగాలలో స్థిరమైన అభివృద్ధి మరియు పర్యావరణ హితాన్ని కోరే పాలనను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యం తో సదస్సు లో పలు తీర్మాణాలు చేయనున్నారు.

దేశ వ్యాప్తంగా 130 నగరాల్లో అనంతపురం క్రియాశీల భాగస్వామ్యం ఉంది. యన్ క్యాప్ నిధులతో అనంతపురం లో చేపట్టిన పనులు వాతావరణంలో కొంత మేరకు మార్పులకు అవకాశం ఏర్పడింది



## ప్రజల పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం



యాడికి, జూన్ 4 (అనంత ప్రభ)
అధికారంలో ఉండగా గత ఐదేళ్లు పేదలకు సంక్షేమ పథకాలు అందించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ప్రతిపక్ష పార్టీగా ప్రజల పక్షాన వారి సమస్యలపై పోరాటం చేస్తోందని యాడికి మండల వైసీపీ నాయకులు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు బుధవారం వైసిపి నాయకులు వెన్నుపోటు దినోత్సవంపై మండల కేంద్రంలోని వైసిపి పార్టీ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ సుధాకర్ బాబు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్ రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకుడు ఫయాజ్ భాష, పేరము స్వర్ణలత, సంజీవ రాయుడు వెంకటరామిరెడ్డి, బ్రహ్మారెడ్డి, నాగేష్ తదితరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము ఏర్పడి నేటికి ఏడాదైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని నేపథ్యంలో వెన్నుపోటు దినం పేరిట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రమంతా నిరసన ర్యాలీలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫరూక్, రామాంజుల రెడ్డి, రాముడు, అశోక్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, భీమేష్ రెడ్డి, చెన్నప్ప తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తలారి నాగేష్



యాడికి, జూన్ 4 (అనంత ప్రభ)
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాయలచెరువు వైసిపి సమన్వయకర్త తలారి నాగేష్ ను బుధవారం ఎన్నుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి మరియు మండల వైసీపీ నాయకులకు తలారి నాగేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తలారి నాగేష్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజా సమస్యలపై సమిష్టిగా పోరాడుతూ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. అహర్నిశలు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న తలారి నాగేష్ ఎన్నిక సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడు ఉపేంద్ర గౌడ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు

## సంక్షేమ హాస్టల్స్ లో సన్న బియ్యం ఇవ్వాలని సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం



పుట్టపర్తి, జూన్ 4 (అనంత ప్రభ)
సత్య సాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గంలో సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సంక్షేమ హాస్టల్స్ లో సన్న బియ్యం ఇవ్వాలని అలాగే హాస్టల్ వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని విద్యార్థులకు అనుగుణంగా మిస్ చార్జీలు ఇవ్వాలని సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది

## ఏడాది పాలన పూర్తి చేసుకున్న తెదేపా



ఆత్మకూరు, జూన్ 4 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రం నందు శాసన సభ్యురాలు పరిటాల సునీత ఆదేశాల మేరకు తెదేపా పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మండల తెదేపా నాయకులు కేకులు కట్ చేసే సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు ప్రజలకు స్వీట్ ను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, హిందూపూర్ పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, మాజీ కన్వీనర్ అనుమప్ప చౌదరి, సూర్యనారాయణ, వాల్మీకి సాధికార సర్వే కందల ఓబుళపతి, రాజా, రమేష్, ఎస్టీ సెల్ కేశవ, సుధాకర్ రెడ్డి , మల్లన్న , మంగళ ఆనందు, కురువ ఆజప్ప మండల సీనియర్ నాయకులు, క్రియాశీలక నాయకులు, వివిధ అనుబంధ కమిటీ నాయకులు, మహిళలు, తెదేపా యువత సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

## గుమ్మేపల్లి లో సమస్యలపై ఎంపీడీవో భాస్కర్ మరియు ఎంపీపీ యోగేశ్వరి వినతి పత్రం



శింగనమల , జూన్ 4 (అనంత ప్రభ)
గుమ్మేపల్లి లో గత 30 సంవత్సరాల నుండి ఉన్న పైప్ లైన్ పాడైపోయినదని మరియు తాగునీటి ఫ్లోరైడ్ సమస్య వల్ల 100 కుటుంబాల తాగునీటి సమస్య ఏర్పడినదని అలాగే గుమ్మేపల్లి ఏకులనాగుపల్లి గ్రామాలలో 3 అంగన్వాడి కేంద్రాలు గత 5 సంవత్సరాల నుంచి అర్ధాంతరంగా నిలిచిపోయాయని వాటికి నిధులు మంజూరుచేసి వెంటనే పనులు ప్రారంభించాలని కోరుతూ సింగనమలలో మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వేసభ్య సమావేశంలో ఎంపీడీవో భాస్కర్ మరియు ఎంపీపీ యోగేశ్వరి వినతి పత్రం సమర్పించిన గుమ్మేపల్లి గ్రామ సర్పంచ్ డేగల లలితమ్మ

## విద్యకు అధిక ప్రాధాన్యత కూటమి ప్రభుత్వంలోనే.. ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, జూన్ 4 (అంతప్రభ)
కళ్యాణదుర్గం తెలుగుదేశం యమ్.యల్.ఏ. అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించి ఉన్నత చదువులు చదువుకునేలా చూస్తున్నారని, అలాగే విద్య ఒక్కటే కాకుండా విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృడంగా ఉండేందుకు క్రీడలను కు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. నేడు కళ్యాణదుర్గం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల ఆవరణంలో నియోజకవర్గంలోని కుందుర్పి, కంబదూరు, శెట్టూరు, కళ్యాణదుర్గంలోని భవనాలకు శిలాపలకాలు ఆవిష్కరించి, అక్కడే భూమిపూజ చేయడం జరిగింది..ఒక్కో భవనం 1.60 కోట్లతో నిర్మాణం కానున్నాయి. మొత్తం నియోజకవర్గంలోని నాలుగు భవనాలకు 6.40 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. భవనాలు నాణ్యతలో ఏ మాత్రం రాజిపడకుండా చూడాలని ఎమ్మెల్యే సూచించారు.. కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన నాగులగుడ్డం దాసరి



శింగనమల , జూన్ 4 (అనంత ప్రభ)
శింగనమల మండలం గురుగుంట్ల గ్రామంలో 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన నాగులగుడ్డం దాసరి వెంకటరమణ మాట్లాడుతూ గురుగుంట్ల గ్రామానికి చెందిన నాగభూషణం కొడుకు మురళి కు గత 15 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న దాసరి వెంకటరమణ మెరుగైన వైద్యం కోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు భవిష్యత్తులో వైద్యం నిమిత్తం ఇంకా ఆర్థిక సహాయం చేస్తానని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు
అనంతరం గాయపడిన మురళి తో మాట్లాడారు కుటుంబ సభ్యులను పరామర్శించారు.
అలాగే అదే గ్రామానికి చెందిన మాచర్లప్ప కుమారుడు వెంకటరమణ పెళ్లికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అలానే అదే గ్రామానికి చెందిన ఎరి స్వామి కుమార్తె అంజలి వివాహానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం నూతన వధువు వరుడు నీల వైవాహిక జీవితం నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని దీవించారు.
ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ ఆది హరి రమేష్ మల్లీ కళ్యాణ్ డ్రైవర్ మల్లీ ఓబులేష్ పవన్ కుమార్ పెన్నా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం నిరసన భారీ ర్యాలీ



ఉరవకొండ, జూన్ 4 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ పట్టణంలో వెన్నపోటు దినం నిరసన భారీ ర్యాలీ బుధవారం వైఎస్ఆర్సిపి నాయకులు నిర్వహించారు. పట్టణంలో ఉరగాద్రి చౌడేశ్వరి దేవి కళ్యాణమండపం నుంచి ర్యాలీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ర్యాలీ ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గంఇంచార్జ్ వై. విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మామకు వెన్నపూ టు ప్రజలకు నమ్మద్రోహం సూపర్ సిక్స్ గాలికి వదిలేసారన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు సంక్షేమ హామీలు అమలు చేయటానికి నాది బాధ్యత అని చెప్పి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ను రాష్ట్రంలో ప్రజలు నిలదీస్తున్నారని ఎద్దేవా చేశారు. సంవత్సర కాలంగా రెడ్ బుక్ రాజ్యాంగం తప్ప రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏసి, ఎర్ర స్వామి, మండల ఉపాధ్యక్షుడు ఈడిగ ప్రసాద్ గౌడ్, సర్పంచ్ లలిత, మాజీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కౌడికి గోవిందు, జడ్పిటిసి ఏసీ పార్వతమ్మ, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, వైఎస్ఆర్సిపి నాయకులు రాజేష్, ఆసిఫ్, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నరు. పట్టణంలో వైఎస్ఆర్సిపి నాయకులు భారీ ర్యాలీ.

## యాడికి లో ఒకవైపు విజయోత్సవ వేడుకలు, మరోవైపు వెన్నుపోటు దినోత్సవం





యాడికి, జూన్ 4 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం ఆయన సందర్భంగా యాడికి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ఒకవైపు విజయోత్సవ ర్యాలీ, మరొకవైపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు దినోత్సవం రెండు బుధవారం ఒకే సమయంలో నిర్వహిస్తుండగా మండల కేంద్రంలో కొంత ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమాలకు తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మరియు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి వస్తున్నారు అన్న సమాచారంతో ఉత్కంఠ వాతావరణం నెలకొన్నది. యాడికి వచ్చిన పెద్దారెడ్డి కుమారుడు హర్షవర్ధన్ రెడ్డిని మండల కేంద్రంలోని కోన రోడ్డు సమీపంలో పోలీసులు అడ్డుకున్నారు. టిడిపి నాయకులు టిడిపి కార్యాలయం నుంచి ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయం వద్దకు బయలుదేరగా విషయం తెలుసుకున్న తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి తన సిబ్బందితో టిడిపి నాయకులను అడ్డుకున్నారు. వైసిపి టిడిపి నాయకులు ఇద్దరు కూడా ఒకే సమయంలో తాసిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లవద్దని పోలీసులు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాడపత్రి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో యాడికి సీఐ ఈరన్న, యాడికి ఎస్సై వెంకటరమణయ్య, పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులు ప్రత్యేక పోలీస్ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు

## అనంతపూర్ టు బెంగళూరు రైలు ప్రారంభం - జనసేన తోట ఓబులేసు



శింగనమల , జూన్ 4 (అనంత ప్రభ)
అనంతపురం టు బెంగళూరు రైలు సేవకు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలపడం చాలా సంతోషకరమైన విషయం అని జనసేన తోట ఓబులేసు తెలియజేశారు. జూన్ 4వ తేదీ మధ్యాహ్నం అనంతపురం రైల్వే స్టేషన్లో జండా ఊపి సేవలు ప్రారంభించిన కూటమి ప్రభుత్వ నాయకులు మరియు రైల్వే శాఖ అధికారులు. ఈ కలను నిజం చేసేందుకు కృషి చేసిన కూటమి ప్రభుత్వ పెద్దలకు,అనంతపురం ఎంపీ శ్రీ అంబికా లక్ష్మీనారాయణ రైల్వే శాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన జనసేన పార్టీ సింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేసు . రైలు ప్రయాణ సమయాలు బెంగళూరులో ఉదయం 8.30 నిమిషాలకు ప్రారంభమై 1.55 నిమిషాలకు అనంతపురం చేరుకొని అలాగే తిరిగి మరియు బెంగళూరుకు 2.10 నిమిషాలకు బయలుదేరి రాత్రి 7.50 నిమిషాలకు బెంగళూరు నగరానికి చేరుకుంటుందని తోట ఓబులేసు తెలియజేశారు. ఇక అనంతపురం నుంచి బెంగళూరుకు వందల రూపాయల ఖర్చు లేకుండా రైలు మార్గాన కేవలం 50 రూపాయల టికెట్ తో ప్రయాణం చేయవచ్చని తెలియజేశారు.

## నేడు పంపనూరు లో ఎమ్మెల్యే పరిటాల సునీత పర్యటన



ఆత్మకూరు, జూన్ 4 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల పరిధిలోని పంపునూరు గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఉదయం 9 గంటలకు పంపనూరు , పార్క్ వద్ద చెట్లు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాలసునీతమ్మ హాజరవుతున్నారు. అదేవిధంగా పంపనూరు గ్రామం లో విత్తన వేరుశెనగ పంపిణీ కార్యక్రమం ను ప్రారంభిస్తారు . కనుక మండలంలోని నాయకులు కార్యకర్తలు,గ్రామా కమిటీ అధ్యక్షులు, బూత్ ఇంచార్జీ లు, యూనిట్ ఇంచార్జీ లు,క్లస్టరించర్జ్ లు, మండల,నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని మండల తెదేపా కన్వీనర్ బోయి శ్రీనివాసులు తెలియజేశారు.

## వంశీ హాస్పిటల్ నందు ప్రాణం కాపాడిన డాక్టర్.విజయ్ పాల్ రెడ్డి




అనంతపురం, జూన్ 4 (అంతప్రభ)
అనంతపురం ఈరోజు ఒక యదార్థ సంఘటన ప్రత్యేకసంఘటన అనంతపురం ఒక ప్రైవేట్ హాస్పిటల్ నందు (వంశీ హాస్పిటల్)ఒక పేసెంట్ ప్రాణం పోయింది అనే పరిస్థితి నుంచి లేచి నిలబడి నడిచే స్థితికి తీసుకొని వచ్చి, ప్రాణాలు కాపాడిన డా.విజయ్ పాల్ రెడ్డి, ఆయన డాక్టర్ల బృందం మరియు ఆయన వైద్య బృందం (వంశీ హాస్పిటల్ యాజమాన్యం మరియు వంశీ హాస్పిటల్ లో పనిచేస్తున్న నర్సింగ్ స్టాఫ్) ఒక జట్టుగా ఉండి తన కుటుంబ సభ్యుడి ప్రాణాలు కాపాడినందుకు వారి బంధుమిత్రులు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు..

## ఒకటూవ డివిజన్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు భారీ జన యాత్ర



అనంతపురం, జూన్ 4 (అంతప్రభ)
అనంతపురం ఈరోజు వై.సి.పి.పార్టీ ఆధ్వర్యంలో నేడు అనంతపురం యమ్.జి.కాలనీ (ఎర్రనెలకొట్టాల )నందు మహిళలు విద్యార్థులు,విద్యార్థి విభాగం అధ్యక్షులు సాకే చంద్ర మరియు మైను ఆధ్వర్యంలో వై.సి.పి.కార్యకర్తలు అభిమాన సంఘాల కలసి రాష్ట్ర ప్రభుత్వం వేత్తరేక విధానలు ప్రజలకు ఇచ్చినా మోసపురితమైన హామీలను ప్రజలపైన మోపుతున్న కరెంట్ ఛార్జ్ లపైన సూపర్ సిక్స్ పథకాలు చంద్రబాబు నాయుడు తమ అధికారం కోసం ఉచిత సలహాలు చెప్పి తెలుగుదేశం పాలనలో రెడ్ బుక్ రాజ్యాంగం తప్ప ఏమి అములు కావడం లేదు,అధికారం కోసం ఎన్ని మోసపూరితమైన హామీలతో అధికారం చే ప్రజలను పన్నుల భారం తప్ప ఏమి లేదు అంటూ పత్రిక ద్వారా తెలపడం జరిగింది.

## కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే రైలును పునఃప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, జూన్ 4 (అంతప్రభ)
కళ్యాణదుర్గం కూటమి యమ్.యల్.ఏ.అమిలినేని సురేంద్ర బాబు పత్రికకు తెలుపుతూ అయ్యా రంగయ్య ఆర్డీటీ 2021 లోనే యఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ ఆపినట్లు తెలిసినా మీరు వాటిని పట్టించుకోలేదు.. నువ్వు చదువుకున్నావో లేదో నాకు తెలియదు.. నువ్వు పాదయాత్ర, చేస్తావో, మోకాలు యాత్ర చేస్తావో మీ ఇష్టం.. నువ్వు నిజంగా ఆర్డీటీకి మంచి చేయాలంటే వెళ్లి ఢిల్లీలో ధర్నాలు, పాదయాత్ర చెయ్.. జిల్లా పరిషత్ కార్యాలయంలో తప్పకుండా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఫొటోలు ఉండాలి, మీ స్వంత కార్యాలయాల్లో మీ నాయకుడి ఫొటో, మీవకుటుంబ సభ్యుల ఫొటోలు పెట్టుకో వద్దనము.. అనవసరమైన చౌకబారు మాటలు మాట్లాడితే సహించేది లేదు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడటం నేర్చుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు దుయ్యబట్టారు..
మన కుటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టి అత్యధికమైన సీట్లు అందించిన రోజు, ప్రజలు మనం కచ్చితంగా అభివృద్ధి చేయగలం అని నమ్మి ఓట్లు వేసి గెలిపించిన రోజు, కాబట్టి కూటమి ప్రభుత్వాన్ని ఆదరించి అత్యధిక సీట్లు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.. దేశం మొత్తం మన ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారు. అభివృద్ధిలో దూసుకుపోతోంది. ప్రధాని నరేంద్ర మోడీ తో కలసి నిధులు తీసుకువచ్చి చంద్రబాబు నాయుడు గారు అభివృద్ధి చేస్తున్నారు. వెన్నుపోటు దినం వైసీపీదే. ఒకవైపు చెల్లికి, తల్లికి వెన్నుపోటు పొడిచి, తరిమేసి కుటుంబానికి పెద్ద వెన్నపోటు పొడిచారు. చిన్నాన్నకి గొడ్డలిపోటుతో వెన్నుపోటు పొడిచిన జగన్, తెలుగుదేశం పార్టీ కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోంది.. ఇప్పటికి కొన్ని హామీలు అంలు చేసిన కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, రైతు భరోసా వచ్చే నెలలో ప్రారంభించనున్నారు. ఈ ఏడాది అన్ని హామీలు అమలు అవుతాయి. నిత్యం ప్రజల్లో ఉండి ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి చేయాలి. రాష్ట్రం విధ్వంసానికి గురైంది కాబట్టి కూటమి ప్రభుత్వం విడిపోకుండా అభివృద్ధి కోసం కలసి పనిచేస్తున్నారు. రైతులకు కావాలసిన వ్యవసాయ పరికరాలు అందించాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుని కోరగా వెంటనే ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. రవాణా వ్యవస్థ మెరుగు పడితే అభివృద్ధికి అడుగులు పడతాయని, పవన్ కళ్యాణ్ గారు కూడా ఎస్టీ గ్రామాలకు రోడ్లు మంజూరు చేస్తామని హామీఇచ్చారన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు పాఠశాలల్లో క్రీడలకు ప్రాధాన్యత ఉండాలని పేర్కొనగా అందుకోసం నియోజకవర్గంలోని పాఠశాలలకు ఐదు వందలు క్రికెట్ కిట్లు, యాభై వాలిబాల్ కిట్లు నా స్వంత నిధులతో పాఠశాలలు పునఃప్రారంభమయ్యేలోగా అందిస్తా. శెట్టూరు ఉన్నత పాఠశాలలో డెస్కులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుపగ స్వంత నిధులతో డెస్కులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పట్టణంలో అభివృద్ధికి వైసీపీ నాయకులు అడ్డుపడుతున్నారు.. పైపులు పగలకొట్ట తాగునీరు రాకుండా చేస్తున్నారు వారిపై చర్యలు తీసుకుంటాం. మున్సిపాలిటీ అభివృద్ధికి మున్సిపల్ చైర్మన్ సహకరించడం లేదు. ఆయనకు గతంలో వారి మంత్రి కుర్చీ కూడా వేయనీయలేదు. నేను మున్సిపల్ సమావేశానికి వెళ్లి ఆయనకు నా పక్కన కుర్చీ వేయించా అది మరచి అభివృద్ధి అడ్డుకుంటున్నారు. గత రెండేళ్లుగా ఆగిపోయిన కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే రైలును కూటమి ప్రభుత్వం అత్యధిక స్థానాలతో గెలుపొందిన రోజున తిరిగి పునఃప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం పచ్చ జెండా ఊపి రైలును ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీల నిర్వీర్యంపై రాప్తాడులో కదం తొక్కిన వైసీపీ శ్రేణులు

- రాప్తాడులో వెన్నుపోటు దినోత్సవ ర్యాలీ లో కదం తొక్కిన వైసిపి
- ప్రజలకు ఇచ్చిన హామీల పై వైఫల్యం చెందిన తెదేపా
- రెడ్ బుక్ పాలనతో మితిమీరిన కక్షపూరిత రాజకీయం
- తెదేపా వచ్చి రాగానే చేసిన అప్పు 1.5 లక్షల కోట్లు
- సంపద సృష్టి అంటే అప్పు చేయడమేనా...!
- హంద్రీనీవా లైనింగ్ కాంక్రీట్ పనులతో రైతాంగానికి తీవ్ర అన్యాయం
- ప్రజలను మోసం చేయడంలో తెదేపా దిట్ట







రాప్తాడు, జూన్ 4 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం లో బుధవారం రోజున రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు కూటమి ప్రభుత్వం అలివిగాని హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసగిస్తున్న చేస్తున్న తరుణంలో వైసిపి అధిష్టానం అధినేత పిలుపుమేరకు రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు, వైసిపి పార్టీ అభిమానులు ప్రజలు స్వచ్ఛందంగా వెన్నుపోటు దినోత్సవ నిరసన ర్యాలీని రాప్తాడు జాతీయ రహదారి నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ప్రజలతో పెద్ద ఎత్తున వెన్నుపోటు దినోత్సవ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల ముందు తెదేపా ప్రజల సంక్షేమానికి కట్టబడి ఉందిని పలు బహిరంగ సభల్లో ఊదరగొట్టిన తెదేపా అధికారాన్ని చేపట్టగానే ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని ప్రజలను నట్టేట ముంచారని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అవసరమైతే ప్రజల సంక్షేమం కోసం సంపద సృష్టించి, సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రజల ఆదుకుంటామని చెప్పిన అధికార పక్షం సూపర్ సిక్స్ పథకాల జాడ ఎక్కడ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం కొలువుతిరీ 12 నెలలు అవుతున్న సంక్షేమాన్ని అమలు చేయకుండా ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చకుండా ప్రజలను నమ్మించి అడుగడుగునా మోసం చేస్తున్న తెదేపాకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన వెన్నుపోటు దినోత్సవ ర్యాలీ తోనైన ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజలును ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి రెడ్డి అన్నారు. తెదేపా ప్రభుత్వం వచ్చి రాగానే 'రెడ్ బుక్ 'పాలన అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తు కక్షపూరిత రాజకీయాలకు తెర లేపుతూ ప్రజలను రెచ్చగొడుతూ వైసిపి శ్రేణులను , నాయకులను, అభిమానులను వైసీపీ సానుభూతిపరులను టార్గెట్ చేసి వేధిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. తెదేపా ప్రజలను నమ్మించి మోసం చేయడంలో వారికి సాటి ఎవరూ రారని ప్రజలు మోసం చేయడంలో తెదేపా దిట్టా... ఆయన అన్నారు. తెదేపా గది నెక్కిన అనతి కాలంలోనే సంక్షేమ పేరుతో 1.5 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేయడం, ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయకపోవడం, ప్రజా వ్యవస్థను గాలికి వదిలేయడం , సూపర్ సిక్స్ పథకాల నిర్వీర్యం ....ఇదంతా చూస్తా ఉంటే సంపద అంతా తెదేపా నాయకుల కోసమే సృష్టించుకుంటున్నట్లు స్పష్టంగా అర్థం అయితోందని మాజీ ఎమ్మెల్యే ఘాటుగా ప్రశ్నించారు. వైద్యం విద్య వ్యవసాయం అన్ని రంగాలను ప్రజలను ఆదుకోవడంలో తెదేపా ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన అన్నారు. నాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న చంద్రబాబు హంద్రీనీవా ప్రాజెక్టును త్రాగునీటి ప్రాజెక్టుగా మార్చి రాయలసీమ రైతాంగానికి అన్యాయం చేస్తూ కేవలం 5 టీఎంసీలకే త్రాగునీటి ప్రాజెక్టుగా కుదించారని తెదేపాకు రైతంగం మీద కేవలం కపట ప్రేమను మాత్రమే చూపిస్తున్నారని ఆయన అన్నారు. అదే నాడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నిత్యం రాయలసీమ రైతంగం కోసమే శ్రమించారని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. నాడు చంద్రబాబు హంద్రీనీవా ను 5 టీఎంసీల త్రాగునీటి ప్రాజెక్టు గా (మార్చిన) కుదించిన జీవోను, నాడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే (త్రాగునీటి ప్రాజెక్టు జీవోను రద్దుచేసి,) హంద్రీనీవా ప్రాజెక్టును పనులను ఒక మహా యజ్ఞం పూర్తిచేసి రాయలసీమ రైతు ప్రయోజనాల కోసం 5 టీఎంసీల తాగునీటి ప్రాజెక్టును 60 టీఎంసీల సాగునీటి ప్రాజెక్టుగా మార్చి రైతు ప్రయోజనాలను కాపాడిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందని ఆయన అన్నారు. అదే నాడు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి బాటలోనే తనయుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పయనిస్తు నాడు రాష్ట్ర ప్రజల కోసం, ప్రజల అభివృద్ధి కోసం, నూతన సంస్కరణలతో ప్రజల సంక్షేమం కోసం లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేసి ప్రజలను ఆదుకోవడం జరిగిందని అదే తరుణంలో హంద్రీనీవా ప్రాజెక్టును 5 వేల కోట్లు టెండర్లను పిలిచి గాలేరు నగరి ని అనుసంధానం చేసి చిత్తూరు నీరు అందించాలని 1500 కోట్లతో హంద్రీనీవా పనులను పూర్తి చేశారని మాజీ ఎమ్మెల్యే గుర్తు చేశారు. నేడు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు , రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హంద్రీనీవాను మేమే ప్రారంభించామని పలు ప్రజా వేదికల్లో ఊదరగొడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ సంపద సృష్టించకుండా అన్ని అబద్ధాలు సృష్టిస్తున్నారని ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారని కమిషన్ల కోసమే 3300 క్యూసెక్కుల సామర్థ్యంతో కాలువ వెడల్పు పనులను తూతు మంత్రంగా చేపట్టారని హంద్రీనీవా లైనింగ్ ,పనుల కాంక్రీట్ పనులతో హంద్రీనీవా పరివాహక ప్రాంత రైతులకు ఒక చుక్క నీరు కూడా అందకుండా లక్షల ఎకరాలు బీడుగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారని రాయలసీమ రైతాంగాన్ని నిరాశ్రయులుగా మార్చబోతుందని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేడు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల హామీల నిర్వీర్యం పై ప్రభుత్వానికి నివేదించేలా చూడాలని తాసిల్దార్ కు వైయస్సార్ సిపి శ్రేణులతో కలిసి వినత పత్రాలు అందించారు

# ఇక నుంచి 50రూపాయలతో బెంగళూరుకు రైలు ప్రయాణం

- అనంతపురం%-%బెంగళూరు రైలు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- నూతన రైలులో ఎంపీ అంబికా, రైల్వే అధికారులతో కలసి ఎమ్మెల్యే సునీత ప్రయాణం
- రైలు మధ్యాహ్నం కాకుండా ఉదయం బయలుదేరితే బాగుంటుందన్న ఎమ్మెల్యే
- అలాగే విజయవాడ రైళ్లకు అదనపు భోగీలు కల్పించాలని విజ్ఞప్తి




అనంతపురం, జూన్ 4 (అంతప్రభ)
అనంతపురం ఈరోజు కూటమి ప్రభుత్వం యమ్.పి అంబికా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అనంతపురం నుండి బెంగళూరు కు ప్రయాణికులకోసం ఇక నుంచి యాభై రూపాయలతో అనంతపురం నుంచి బెంగళూరుకు రైలు ప్రయాణం చేయవచ్చని.. ఇది ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం-బెంగళూరు రైలు ప్రారంభోత్సవంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రైల్వే శాఖ అధికారులు, జిల్లా టీడీపీ నాయకులు, మహిళలతో కలసి పాల్గొన్నారు. అనంతపురం నుంచి రైలు ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యేరాప్తాడు యమ్.యల్.ఏ.పరిటాల సునీత వారితో కలసి అదే రైలులో ప్రసన్నాయపల్లి వరకు ప్రయాణించారు. ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ లో రాప్తాడు మండల నాయకులతో కలిసి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు ఘనంగా సన్మానం చేశారు. రైలులో ఉన్న ప్రయాణీకులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ నేటితో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైందన్నారు. ఇంత మంచి రోజు.. మంచి కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు బెంగళూరుకు వెళ్లాలంటే బస్సుల మీద ఎక్కువగా ఆధారపడే వారని.. అంతే కాకుండా ఛార్జీల ధర ఎక్కువగా ఉండేదన్నారు. ఎక్స్ ప్రెస్ రైళ్లు ఉన్నా అందులో సీట్లు లేక ఇబ్బందులు పడ్డారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథిలు పార్లమెంట్ లో మాట్లాడి పుట్టపర్తి-బెంగళూరుకు మధ్య నడిచే రైలును అనంతపురం నుంచి బెంగళూరుకు నడిచేలా చేశారన్నారు. ఇందుకు జిల్లా ప్రజల తరుపున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెపారు. కేవలం యాభై రూపాయలతోనే ఇక బెంగళూరుకు వెళ్లవచ్చువన్నారు. ఈ రైలు కూలీలు, పేదలకు ఎంతో ఉపయోపగడుతుందన్నారు. అయితే ఈ రైలు మధ్యాహ్నం కాకుండా ఉదయం వేళ ప్రారంభిస్తే.. ఉద్యోగులు, ఉదయం పనులకు వెళ్లే వారికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అలాగే సాయంత్రం బెంగళూరు నుంచి బయలుదేరితే అక్కడి నుంచి వచ్చే వారికి కూడా బాగుంటుందన్నారు. మరోవైపు విజయవాడకు వెళ్లే రైళ్లు కూడా చాలా తక్కువగా ఉన్నాయని.. పిల్లల చదువులు, అమరావతికి వెళ్లే వారు సీట్లులేక చాలా మంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై ఎంపీలు చొరవ తీసుకుని విజయవాడకు మరో ప్రత్యేక రైలు కానీ లేదంటే ప్రస్తుతం నడుస్తున్న రైళ్లలో అదనపు బోగీలు ఏర్పాటు చేయాలని, కొండవీడును ప్రతిరోజూ నడిచేలా చూడాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు...

# విజయవంతమైన వెన్నుపోటు దినోత్సవ ర్యాలీ

మొదటి పేజి తరువాయి

వై.విశ్వేశ్వర రెడ్డి అన్నారు. తెదేపా ప్రభుత్వం వచ్చి రాగానే 'రెడ్ బుక్ 'పాలన అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తు కక్షపూరిత రాజకీయాలకు తెర లేపుతూ వైసిపి శ్రేణులను , నాయకులను, అభిమానులను వైసీపీ సానుభూతిపరులను టార్గెట్ చేసి వేధిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. తెదేపా ప్రజలను నమ్మించి మోసం చేయడంలో వారికి సాటి ఎవరూ రారని ప్రజలు మోసం చేయడంలో తెదేపా దిట్టా ఆయన అన్నారు. తెదేపా గది నెక్కిన అనతి కాలంలోనే సంక్షేమ పేరుతో 1.5 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేయడం, ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా ప్రజా వ్యవస్థను గాలికి వదిలేయడం , సూపర్ సిక్స్ పథకాల నిర్వీర్యం ....ఇదంతా చూస్తా ఉంటే సంపద అంతా తెదేపా నాయకుల కోసమే సృష్టించుకుంటున్నట్లు స్పష్టంగా అర్థం అయితోందని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి అన్నారు. వైద్యం విద్య వ్యవసాయం అన్ని రంగాలను ప్రజలను ఆదుకోవడంలో తెదేపా ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. నాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న చంద్రబాబు హంద్రీనీవా ప్రాజెక్టును త్రాగునీటి ప్రాజెక్టుగా మార్చి రాయలసీమ రైతాంగానికి అన్యాయం చేస్తూ కేవలం 5 టీఎంసీలకే త్రాగునీటి ప్రాజెక్టుగా కుదించారని తెదేపాకు రైతంగం మీద కేవలం కపట ప్రేమను మాత్రమే చూపిస్తున్నారని ఆయన అన్నారు. అదే నాడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నిత్యం రాయలసీమ రైతంగం కోసమే శ్రమించారని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి అన్నారు. నాడు చంద్రబాబు హంద్రీనీవా ను 5 టీఎంసీల త్రాగునీటి ప్రాజెక్టు గా (మార్చిన) కుదించిన జీవోను, నాడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే (త్రాగునీటి ప్రాజెక్టు జీవోను రద్దుచేసి,) హంద్రీనీవా ప్రాజెక్టును పనులను ఒక మహా యజ్ఞం పూర్తిచేసి రాయలసీమ రైతు ప్రయోజనాల కోసం 5 టీఎంసీల తాగునీటి ప్రాజెక్టును 60 టీఎంసీల సాగునీటి ప్రాజెక్టుగా మార్చి రైతు ప్రయోజనాలను కాపాడిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందని ఆయన అన్నారు. అదే డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి బాటలోనే తనయుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పయనిస్తు నాడు ప్రజల సంక్షేమం కోసం ప్రజల అభివృద్ధి కోసం నూతన సంస్కరణలతో హంద్రీనీవా ప్రాజెక్టును 5 వేల కోట్లు టెండర్లను పిలిచి గాలేరు నగరి ని అనుసంధానం చేసి చిత్తూరు నీరు అందించాలని 1500 కోట్లతో హంద్రీనీవా పనులను పూర్తి చేశారని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి గుర్తు చేశారు. నేడు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు , రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హంద్రీనీవాను మేమే ప్రారంభించామని ఛాయాపురం ప్రజా వేదికలో అన్ని అబద్ధాలు చెబుతూ మరోసారి ప్రజలను బురిడీ కొట్టించారని కమిషన్ల కోసమే 3300 క్యూసెక్కుల సామర్థ్యంతో కాలువ వెడల్పు పనులను తూతు మంత్రంగా చేపట్టారని హంద్రీనీవా లైనింగ్ ,పనుల కాంక్రీట్ పనులతో హంద్రీనీవా పరివాహక ప్రాంత రైతులకు ఒక చుక్క నీరు కూడా అందకుండా లక్షల ఎకరాలు బీడుగా మరి రాయలసీమ రైతాంగాన్ని నిరాశ్రయులుగా మార్చబోతుందని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేడు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల హామీల నిర్వీర్యం పై ప్రభుత్వానికి నివేదించేలా చూడాలని తాసిల్దార్ కు వైయస్సార్ సిపి శ్రేణులతో కలిసి వినత పత్రాలు అందించారు

## పాల్తూరు లో ఏడాది పాలన సంబరాలు




ఉరవకొండ, జూన్ 4 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని పాల్తూరు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిఈరోజుకి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భముగా తెలుగు తమ్ముళ్లు బుధవారం సంబరాలు చేసుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నుల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు సంబరాలు నిర్వహించామన్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బీడీ చిన్న.మారయ్య, టిడిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు.



ఉరవకొండ, జూన్ 4 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణంలో సుదీర్ఘకాలంగా ఒకటో వార్డు కొలిమి ప్రాంతంలో లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది .స్థానిక ప్రజలు కొన్ని సంవత్సరాలుగా ఉన్న విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించినందుకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , పయ్యావుల శ్రీనివాసులు కృతజ్ఞత తెలిపారు .ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు కట్టుబడి కలందర్ ,ప్యారం కేశవ,ఆర్కే కాజా ,వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్. మీనుగా పెద్దన్న గోల్డ్ స్మిత్ హో సిఎం.అనిల్. జమీల్ విద్యుత్ శాఖ ఏఈ గురుమూర్తి పర్యవేక్షణలో లైన్మెన్ శర్మాస్ తదితరులు పాల్గొన్నారు. యూకేడి ఫోటో రైట్ అప్. ఒకటో వార్డులో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు.

# ధర్మవరం పట్టణంలో భారతీయ జనతా పార్టీలోకి భారీ చేరిక



ధర్మవరం, జూన్ 4 (అంతప్రభ)
ధర్మవరం పట్టణం 31వ వార్డు కు చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు మల్లికార్జున తన మిత్రబృందంతో మరియు అనుచర వర్గంతో కలసి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) లో చేరారు. ఈ సందర్భంగా వారికి ధర్మవరం మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వారికి పార్టీ కండువా కప్పి, వారిని బీజేపీ కుటుంబంలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. 2024 జూన్ 4వ తేదీ రాష్ట్ర ప్రజలు మరియు ధర్మవరం నియోజకవర్గం ప్రజలు చరిత్రలో మరిచిపోలేని రోజు. 2024 మే 13న జరిగినఎన్నికల్లో 2024 జూన్ 4వ తేదీ ప్రజలు ఇచ్చిన చరిత్రాత్మక తీర్పుతో ఎన్డీయే(బీజేపీ, టీడీపీ, జనసేన) కూటమి ప్రభుత్వం ఏర్పాటై నేటికి సరిగ్గా నేటికీ ఏడాది. ఈ శుభ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మరియు ధర్మవరం నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి అహంకారానికి, గర్వానికి, పతనానికి, నిజాయితీ పరుడైన సత్యకుమార్ యాదవ్ గారి విజయానికి సంకేతంగా నిలిచింది. కేతిరెడ్డి పేదలకు ఇవ్వాల్సిన ఇంటి స్థలాలను బినామీలకు కట్టబెట్టారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన వాటికి తండ్రి పేరు పెట్టుకునే స్థాయికి దిగజారారు. ఆయన శాసనవాదిగా కాకుండా వ్యాపారులపై బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తిగా ప్రజల మదిలో నిలిచిపోయారు. కేతిరెడ్డి పరిపాలనలో రెవెన్యూ రికార్డుల తారుమార్లు, కమిషన్ల పాలన, చెరువుల్లో అక్రమ గెస్ట్ హౌస్‌లు, చేనేత వ్యాపారస్తులను మోసం చేయడం, పట్టణంలోని వ్యాపారులపై దాడులు, దారుణ కార్యక్రమాలు అన్నీ ధర్మవరం నియోజకవర్గ ప్రజల మదిలో నాటుకుపోయాయి. కేతిరెడ్డిని ప్రజలు తిరస్కరించడమే ధర్మవరం ప్రజాస్వామ్య చైతన్యానికి నిదర్శనం. అలాగే ఈరోజు వైసిపి పార్టీ వారు చేపట్టినటువంటి వెన్నుపోటు దినం చాలా హాస్యాస్పదంగా ఉంది అని పేర్కొన్నారు అనంతరం ధర్మవరం శాసనసభ్యులు మరియు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయి. ముఖ్యంగా, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 10 పడకల డయాలసిస్ సెంటర్, రూ. 23 లక్షలతో ఆసుపత్రి రోడ్ల నిర్మాణం, 100 పడకల ఆసుపత్రిని 150 పడకలకు విస్తరణ, ఎస్సీ, బీసీ బాలికల వసతి గృహాలలో ఆర్.ఓ ప్లాంట్లు, తాడిమర్రి మండలం శివంపల్లి గ్రామం, పోతుగుంట కాలనీల్లో ఆర్.ఓ ప్లాంట్లు, ధర్మవరం పట్టణంలో 27వ, 28వ వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైన్లు, నీటి సదుపాయాలు, తుంగభద్ర హెచ్ఎల్సీ పీఆర్ కుడికాలువ ద్వారా అదనంగా ఒక టీఎంసీ నీటి విడుదల, తాడిమర్రి మండలంలో 150 ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ, చిత్రావతి జలాశయం ఎక్స్టెన్షియా కింద మరిమేకలపల్లిలో 95 ఎస్సీ కుటుంబాలకు రూ. 9.5 కోట్లు (ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు) అందించడం, సమ్మర్ ఆక్షన్ ప్లాన్ కింద 39 బోర్లు వేయించడం, నియోజకవర్గంలోని 2000కు పైగా యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు, బత్తలపల్లి మండల కేంద్రంలో కొత్త బీసీ బాలికల హాస్టల్ ప్రారంభం ఇటీవలంగా నియోజకవర్గం లో కొత్తగా చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని హెర్బల్ పార్కులు, రాక్ గార్డెన్స్, ఆర్వో వాటర్ ప్లాంట్స్, 35 కోట్ల రూపాయల విలువైన హ్యాండ్లూమ్ క్లస్టర్ వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ఆరోగ్యాభివృద్ధితో పాటు ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తాయని హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ ధర్మవరం అభివృద్ధికి మంత్రి సత్య కుమార్ యాదవ్ చేస్తున్న కృషి, సేవా కార్యక్రమాలు చూసి ఆకర్షితులమై నేడు హరీష్ బాబు ఆధ్వర్యంలో బీజేపీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, జిల్లా మైనార్టీ నాయకులు నబి రసూల్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, కుంచపు నారప్ప, ఏలుకుంట్ల లక్ష్మీనారాయణ, పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ, చిగిచెర్ల ఆదినారాయణ, గొట్లూరు అనిల్, రవి, జి. నరేష్, చంద్ర మహేష్, మహిళా నాయకురాలు రాధమ్మ, మహాలక్ష్మి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన మొదలై ఏడాది - పీడ విరగడై నేటికీ ఏడాది



ఉరవకొండ, జూన్ 4 (అనంత ప్రభ)
కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గంలో జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.
సుపరిపాలన మొదలై ఏడాది - పీడ విరగడై నేటికీ ఏడాది అనే ప్రత్యేక పోస్టర్లు ప్రజలకి తెలియచేసేలా ఆవిష్కరించడం జరిగింది.
సుపరిపాలన మొదలై ఏడాది - పీడ విరగడై నేటికీ ఏడాది నేటితో ఏడాది సందర్భంగా ప్రజా తీర్పుకు ,ప్రజా చైతన్యానికి,ప్రజాస్వామ్య పరిరక్షణకు కూటమి చారిత్రక విజయానికి ఏడాది. జనసేన పార్టీ నూరు శాతం విజయవంతం అయిందన్నారు.
జనసేన పార్టీ ఇంచార్జ్ 'గౌతమ్ కుమార్' మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే రోజు భారతదేశ రాజకీయ చరిత్రలో నిలిచిపోయే రోజు, 5 ఏళ్ల అరాచక పాలనను తరిమికొట్టి, నిరంకుశ పాలన కోతలను ప్రజలు తమ ఓటు హక్కుతో బద్దలుకొట్టి, ప్రజాస్వామ్య పరిరక్షణకు నాంది పలికిన రోజు అన్నారు.
దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ దృఢమైన నాయకత్వం, నాలుగున్నర దశాబ్దాల రాజకీయ అనుభవం, ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని ప్రజాక్షేత్రంలో దృఢంగా నిలచిన ముఖ్యమంత్రి 'చంద్ర బాబు' నేతృత్వంలో,



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ. 50 లక్షల నుంచి రూ. 75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.



# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరవైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిసున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీపురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com